


- బీహార్‌లో ఓటర్ అధికార్ ర్యాలీ
- రాహుల్ గాంధీ బైక్ యాత్ర చేపట్టారు
- బీహార్ వీధుల్లో దూసుకుపోయారు
- ఆర్జేడీ నేత తేజస్వీయాదవ్ పాల్గొన్నారు
- ఈ ర్యాలీ మొదట్లో బాగానే సాగింది
- ర్యాలీలోకి కాంగ్రెస్, ఆర్జేడీ కార్యకర్తలు
- రాహుల్‌ని ముద్దుపెట్టేందుకు యత్నం
- 300 కిలోమీటర్ల యాత్రను పూర్తి చేశారు

**విశాలభారతి, నేషనల్:**
బీహార్ లో ఎన్నికల సంఘం ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ పేరుతో 65 లక్షల ఓట్లు తొలగించడానికి నిరసనగా లోక్ సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ చేపట్టిన ఓటర్ అధికార్ ర్యాలీ కొనసాగుతోంది. ఇవాళ ఈ ర్యాలీ సందర్భంగా రాహుల్ గాంధీ బైక్ యాత్ర చేపట్టారు.

2లో


# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

సోమవారం, హైదరాబాద్ 25.08.2025 | 24 క్యారెట్లు 10,162.00 | కిలో వెండి 1,30,000 | 29 °C | సంపుటి:3 | సంచిక:237

www.vishalabharati.com




# రేవంత్ ద్విముఖ వ్యూహాలు

## కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశం

- పలు అంశాలను ప్రస్తావించిన సీఎం రేవంత్ రెడ్డి
- బీసీ రిజర్వేషన్లు, ఓట్ చోరీపై ఉద్యమించాలి
- త్వరలో ఓట్ చోరీ పాదయాత్రలో పాల్గొంటాను
- పార్టీ ఆదేశాల ప్రకారం రాష్ట్రంలో కులగణ
- బీసీలకు విద్యా,ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు
- స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు 50 శాతం
- మించకుండా కేసీఆర్ గతంలో చట్టం చేశారు
- - ఈ అడ్డంకిని తొలగించడానికి ఆర్డినెన్స్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
అధికార కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు అంశాలను ప్రస్తావించారు. బీసీ రిజర్వేషన్లు, ఓట్ చోరీపై ఉద్యమించాలని నిర్ణయించారు. ఈ క్రమంలో ఈ నెల 26వ తేదీన రేవంత్ రెడ్డి బీహార్ కు వెళ్లనున్నారు. లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ నిర్వహించ తలపెట్టిన ఓట్ చోరీ పాదయాత్రలో పాల్గొననున్నారు. రాహుల్ గాంధీ, పార్టీ ఆదేశాల ప్రకారం రాష్ట్రంలో కులగణన చేపట్టామని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. బీసీలకు విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తు మంత్రివర్గంలో తీర్మానాన్ని ఆమోదించామని, అసెంబ్లీలో బిల్ సైతం పాస్ చేసుకున్నామని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తు విడిగా మరో బిల్ తీసుకొచ్చామని అన్నారు.

మిగతా 2 లో

# గర్భిణీని ముక్కలుగా నరికిన భర్త..



## మేడ్చల్ జిల్లాలో అమానుష ఘటన

- గర్భవతిగా ఉన్న భార్యను హత్య
- మృతదేహాన్ని ముక్కలుగా చేసిన దారుణం
- పోలీసులకు నిందితుడ్ని అరెస్ట్ చేశారు
- స్వాతి, మహేందర్‌ని ప్రేమ పెళ్లి చేసుకుంది
- బోడుప్పల్‌లో నివాసం ఉంటున్నారు
- దంపతుల మధ్య తరచూ గొడవలు
- మహేందర్ తన భార్య స్వాతిని హత్య చేశాడు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
మేడ్చల్ జిల్లా మేడిపల్లి పరిధిలోని బాలాజీ హిల్స్‌లో అమానుష ఘటన చోటుచేసుకుంది. ఓ వ్యక్తి గర్భవతిగా ఉన్న భార్యను హత్య చేసి, మృతదేహాన్ని ముక్కలుగా చేసిన దారుణం వెలుగు చూసింది. గర్భవతిని మరింత జాగ్రత్తగా చూసుకోవాల్సింది పోయి దారుణంగా హత్య చేశాడు

మిగతా 2 లో

# దేవుడు గొప్ప డిజైనర్: సీఎం రేవంత్ రెడ్డి

- ఏఐజీ హాస్పిటల్‌లో బయోడిజైన్ ఇన్నోవేషన్ సమ్మిట్
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి
- దేవుడు గొప్ప డిజైనర్.. ప్రకృతి ఉత్తమ గురువు
- లైఫ్ సైన్సెస్, వైద్యంలో తప్పులు చేయకండి
- కృత్రిమ మేధస్సు బయోడిజైన్‌కు ఉదాహరణ
- మానవుల మెదడు ఆధారంగా కృత్రిమ మేధస్సు
- తెలంగాణ అభివృద్ధి దిశగా పనిచేస్తున్నాం
- - 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ



2 లో



# రాహుల్ గాంధీ బాటలో కిషన్ రెడ్డి

- ఓట్ చోరీపై కిషన్ రెడ్డి మాట్లాడారు
- తెలంగాణలో ఓటర్ల జాబితాను సవరించాలి
- డబుల్ ఓట్లు లక్షల సంఖ్యలో ఉన్నాయి
- సిటీలో 4 లక్షల ఓట్లు తొలగించాల్సి ఉంది
- బీహార్‌లో ఇల్లీగల్ ఓట్లు, హైదరాబాద్లో డబుల్ ఓట్లు
- ఇది దేశవ్యాప్తంగా ఉన్న సమస్య
- ఓటర్ల ప్రక్రియను ప్రక్షాళన చెయ్యలేకపోతోంది

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
రాజకీయ నేతలు.. పరిస్థితిని బట్టీ మాట్లాడుతూ ఉంటారు. వారు ఎప్పుడు, ఎక్కడ ఉన్నారు అనే దాన్ని బట్టీ వారి వ్యాఖ్యలు, వాటి అర్థాలు మారిపోతూ ఉంటాయి. పార్లమెంట్‌లో ప్రతిపక్ష నేతగా.. రాహుల్ గాంధీ.. ఓట్ల

మిగతా 2 లో

# కాంగ్రెస్‌ని మడత పెట్టి కొడతారు

- బీఆర్ఎస్ ముఖ్య నేతలతో కేటీఆర్ సమావేశం
- మియాపూర్‌లోని ఒక ఫంక్షన్ హాల్ వేదికగా
- ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు
- 20 నెలల్లో రేవంత్ రెడ్డి చేసింది శూన్యం
- కేసీఆర్‌పై తప్పుడు కేసులు నమోదు
- హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
ఉప ఎన్నిక వస్తుందని పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలు భయపడుతున్నారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మంచి పనులు చేస్తే.. ఉప ఎన్నికలు అంటే భయం ఎందుకని పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలను ఆయన సూటిగా ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ టికెట్‌పై పోటీ చేయాలని.. ఎవరు గెలుస్తారో చూసుకుందమంటూ పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలకు ఆయన సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డినా?.. కేసీఆరా? అనేది ప్రజలే తేలుస్తారని స్పష్టం చేశారు.
ఆదివారం హైదరాబాద్ మియాపూర్‌లోని ఒక ఫంక్షన్ హాల్ వేదికగా శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలతో ఆయన సమావేశమయ్యారు. దీనికి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఈ కాంగ్రెస్ పార్టీ 20 నెలల పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. కేసీఆర్, కేటీఆర్‌లపై కేసులు నమోదు చేయడం తప్పా

.. మిగతా 2 లో






vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

సోమవారం
25.08.2025
హైదరాబాద్

epaper:vishalabharati.com
www.vishalabharati.com





# రేవంత్ ద్విముఖ వ్యూహాలు



స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు 50 శాతం మించకుండా కేసీఆర్ గతంలో చట్టం తెచ్చారని, ఈ అడ్డంకిని తొలగించడానికి ఆర్డినెన్స్ ఇచ్చామని రేవంత్ రెడ్డి చెప్పారు. కేసీఆర్ తెచ్చిన చట్టాన్ని సవరించడానికి తెచ్చిన ఆర్డినెన్స్ ను గవర్నర్ కేంద్రానికి పంపారని చెప్పారు. బీసీలకు అన్ని రంగాల్లో, అన్ని రకాలుగా మేలు జరగాల్సిందేనని రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. రిజర్వేషన్ల అమలులో ఎదురవుతున్న అడ్డంకులను న్యాయ ప్రక్రియ ద్వారా తొలగించడానికి అందుబాటులో ఉన్న మార్గాలను అన్వేషిస్తున్నామని అన్నారు. బీసీలకు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని నెరవేర్చి తీరుతామని అన్నారు. ఈ విషయంలో రాహుల్ గాంధీ మాట నిలబడాలని వ్యాఖ్యానించారు.

కేసీఆర్ తెచ్చిన చట్టం ప్రకారం బీసీ లకు ఒక్క శాతం రిజర్వేషన్ కూడా రాదని రేవంత్ స్పష్టం చేశారు. 90 రోజుల్లో రాష్ట్రపతి బిల్లులను ఆమోదించాలన్న అంశంపై సుప్రీంకోర్టు లో రాష్ట్ర వాదనలు వినిపించడం కోసం ఇద్దరు న్యాయవాదులను నియమించామని పేర్కొన్నారు. అందులోనే రాష్ట్రపతి దగ్గర ఉన్న మన బీసీ బిల్లు అంశం ప్రస్తావనకు వస్తుందని అన్నారు. విడిగా సుప్రీంకోర్టుకు వెళ్తే పిటీషన్ లిస్టింగ్ కు రావడానికి చాలా సమయం పడుతుందని పేర్కొన్నారు. బీహార్ లో రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న ఓట్ చోరీ పాదయాత్రకు ఈ నెల 26వ తేదీన హాజరవుతున్నానని రేవంత్ చెప్పారు.

బీఆర్ ఎస్, బీజేపీ కలిసి యూరియా కొరతపై డ్రామాలు ఆడుతున్నాయని, యూరియా ఇచ్చే పార్టీకే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో మద్దతు ఇస్తానని కేటిఆర్ చెప్పడం లోనే వాళ్ల తీరు అర్థమౌతోందని చెప్పారు. యూరియా కోసం నాలుగుసార్లు కేంద్రమంత్రులు జేపీ నడ్డా, అనుప్రియా పటేల్ ను కలిశానని గుర్తు చేశారు. తెలంగాణకు చెందిన సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డిని ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేసినందుకు ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి.. సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే, ఇండియా కూటమిలోని ఇతర పార్టీలకు ధన్యవాదం తెలిపారు. దీనిపై ఓ తీర్మానాన్ని ఆమోదించారు.

42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీ ఆమోదించిన బిల్లులు లేదా తర్వాత తెచ్చిన ఆర్డినెన్స్ కు రాష్ట్రపతి ఆమోదం తెలపాల్సి ఉంటుంది. ఇది జరిగే అవకాశం తక్కువగా ఉండటంతో కాంగ్రెస్ పార్టీ 42 శాతం బీసీలకు సీట్లు కేటాయించేలా నిర్ణయం తీసుకొని ఎన్నికలకు వెళ్లాలని దాదాపు నిర్ణయించింది. పీఏసీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూడు ప్రత్యామ్నాయాలను నేతల ముందుంచారు. మంత్రులతో ఏర్పాటు చేసిన కమిటీ 26వ తేదీలోగా నివేదిక ఇవ్వాలని సూచించారు. ఆ తర్వాత న్యాయ సలహా తీసుకొని 29వ తేదీన జరిగే మంత్రివర్గ సమావేశంలో తుది నిర్ణయం తీసుకోనున్నారు.

29వ తేదీన మంత్రివర్గంలో నిర్ణయం తీసుకున్న తర్వాత కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం సీట్లు ఇచ్చి ఎన్నికలను వెళ్లాలనుకొంటే ఎన్నికల నిర్వహణ కోసం ఎన్నికల సంఘానికి నివేదిస్తారు. కాగా, ఇప్పటికే ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేసుకొని ఉన్నందున మొదటి వారంలో షెడ్యూలు ప్రకటించే అవకాశం ఉంది. అటు బీఆర్ఎస్ సైతం ఎన్నికలకు సిద్దమని చెబుతోంది. ప్రభుత్వం పైన వ్యతిరేకత ఉందని.. తమకు కలిసి వస్తుందని అంచనా వేస్తున్నారు. బీజేపీ సైతం ఈ ఎన్నికల ద్వారా తమ బలం పెరిగిందనే విషయం స్పష్టమవుతోందని చెబుతున్నారు. దీంతో, తెలంగాణలో ఈ ఎన్నికల సమరం ప్రధాన పార్టీలకు ప్రతిష్ఠాత్మకంగా మారనున్నాయి.

# రాహుల్ గాంధీకి ముద్దు..!

బైక్ పై హెల్మెట్ పెట్టుకుని రాహుల్ గాంధీ బీహార్ వీధుల్లో దూసుకుపోతుండగా.. ఆయనతో పాటు ఆర్జేడీ నేత తేజస్వీయాదవ్ కూడా మరో బైక్ పై ప్రయాణించారు. ఈ సమయంలో ఓ అనూహ్య ఘటన చోటు చేసుకుంది.

బీహార్ లోని పూర్ణియా జిల్లాలో ఉన్న అరారియాలో ఇవాళ రాహుల్ గాంధీ బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీ మొదట్లో బాగానే సాగింది. అ తర్వాత రాహుల్ ర్యాలీలోకి కాంగ్రెస్, ఆర్జేడీ కార్యకర్తలు దూసుకురావడం ప్రారంభించారు. ఆ సమయంలో ర్యాలీ మధ్యలోకి వచ్చిన ఓ వ్యక్తి రాహుల్ గాంధీ బైక్ వద్దకు సమీపించి అతనికి ముద్దు పెట్టి కౌగిలించుకునేందుకు ప్రయత్నించాడు. వెంటనే రాహుల్ భద్రతా సిబ్బంది అతన్ని పక్కకి లాగేశారు. దీంతో ర్యాలీలో కలకలం రేగింది. ఆ తర్వాత సజావుగానే సాగింది.

అయితే రాహుల్ కు ముద్దుపెట్టేందుకు ప్రయత్నించిన వ్యక్తిని గుర్తించినా వెంటనే పట్టుకోలేదు. దీంతో అతను పక్కకు వెళ్లిపోవడం కనిపించింది. ఈ ఘటన రాహుల్ గాంధీ భద్రతా ఉల్లంఘనలకు నిదర్శనమని కాంగ్రెస్ పార్టీతో పాటు మిత్రపక్షాలు ఆరోపించాయి. సోషల్ మీడియాలో సైతం నెటిజన్లు రాహుల్ భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తూ ట్వీట్లు పెడుతున్నారు. గతంలో రాహుల్ తండ్రి రాజీవ్ తో పాటు నానమ్మ ఇందిరాగాంధీ సైతం హత్యలకు గురైన అంశాన్ని సైతం తెరపైకి తెస్తున్నారు.

ఆగస్టు 17న బీహార్ లోని ససారాం నుంచి రాహుల్ గాంధీ తన ఓటర్ అధికార్ యాత్రను ప్రారంభించారు. 1300 కిలోమీటర్ల యాత్రను 16 రోజుల్లో పూర్తి చేయాలని టార్గెట్ కూడా పెట్టుకున్నారు. ఈ యాత్రకు ప్రతీ చోటా భారీ మద్దతు లభిస్తోంది. భారీ ఎత్తున కాంగ్రెస్, ఆర్జేడీ శ్రేణులు తరలివచ్చి రాహుల్ యాత్రకు మద్దతుగా నిలుస్తున్నారు. ఇప్పటికే రాహుల్ గాంధీ తమ ఇండియా కూటమి తరఫున కాబోయే ప్రధాని అని ఆర్జేడీ నేత తేజస్వీయాదవ్ ప్రకటించారు. దీనికి ఇండియా కూటమిలో ఇతరుల నుంచి వ్యతిరేకత కూడా రాకపోవడం ఆయనకు పెరుగుతున్న మద్దతుకు నిదర్శనమని అంటున్నారు.

42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీ ఆమోదించిన బిల్లులు లేదా తర్వాత తెచ్చిన ఆర్డినెన్స్ కు రాష్ట్రపతి ఆమోదం తెలపాల్సి ఉంటుంది. ఇది జరిగే అవకాశం తక్కువగా ఉండటంతో కాంగ్రెస్ పార్టీ 42 శాతం బీసీలకు సీట్లు కేటాయించేలా నిర్ణయం తీసుకొని ఎన్నికలకు వెళ్లాలని దాదాపు నిర్ణయించింది. పీఏసీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూడు ప్రత్యామ్నాయాలను నేతల ముందుంచారు. మంత్రులతో ఏర్పాటు చేసిన కమిటీ 26వ తేదీలోగా నివేదిక ఇవ్వాలని సూచించారు. ఆ తర్వాత న్యాయ సలహా తీసుకొని 29వ తేదీన జరిగే మంత్రివర్గ సమావేశంలో తుది నిర్ణయం తీసుకోనున్నారు.

29వ తేదీన మంత్రివర్గంలో నిర్ణయం తీసుకున్న తర్వాత కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం సీట్లు ఇచ్చి ఎన్నికలను వెళ్లాలనుకొంటే ఎన్నికల నిర్వహణ కోసం ఎన్నికల సంఘానికి నివేదిస్తారు. కాగా, ఇప్పటికే ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేసుకొని ఉన్నందున మొదటి వారంలో షెడ్యూలు ప్రకటించే అవకాశం ఉంది.

అటు బీఆర్ఎస్ సైతం ఎన్నికలకు సిద్దమని చెబుతోంది. ప్రభుత్వం పైన వ్యతిరేకత ఉందని.. తమకు కలిసి వస్తుందని అంచనా వేస్తున్నారు. బీజేపీ సైతం ఈ ఎన్నికల ద్వారా తమ బలం పెరిగిందనే విషయం స్పష్టమవుతోందని చెబుతున్నారు. దీంతో, తెలంగాణలో ఈ ఎన్నికల సమరం ప్రధాన పార్టీలకు ప్రతిష్ఠాత్మకంగా మారనున్నాయి.

# రాహుల్ గాంధీ బాటలో కిషన్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

చోరీ ఆరోపణలు, ఓటర్ల జాబితాల్లో అక్రమాల్ని హైలెట్ చేసి.. తద్వారా కేంద్ర ఎన్నికల సంఘం, బీజేపీని టార్గెట్ చేశారు. ఆయన వ్యూహం క్లియర్‌గా ఉంది. ఈ వ్యూహం ద్వారా బీజేపీని చిక్కుల్లో పడేసేందుకు రాహుల్ ఎంచుకున్నారు. మరి కేంద్ర మంత్రి, బీజేపీ సీనియర్ నేత అయిన కిషన్ రెడ్డి.. రాహుల్ వ్యాఖ్యల్ని సమర్థిస్తున్నట్లుగా మాట్లాడటం హాట్ టాపిక్ అయ్యింది. ఆయన ఎందుకు రాహుల్ లైన్ లోకి వెళ్లారనేది వ్యూహాత్మకం.

**కిషన్ రెడ్డి ఏమన్నారు...?**

తెలంగాణలో ఓటర్ల జాబితాను సవరించాలి అని కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో డబుల్ ఓట్లు లక్షల సంఖ్యలో ఉన్నాయనీ.. సవరణ జరిగితే సిటీలో 4 లక్షల ఓట్లు తొలగించాల్సి ఉంటుందని అన్నారు. బీహార్‌లో ఇల్లీగల్ ఓట్లు, హైదరాబాద్లో డబుల్ ఓట్లు ఉన్నాయనీ, ఇది దేశవ్యాప్తంగా ఉన్న సమస్య అని ఆయన అన్నారు. తద్వారా ఆయన రాహుల్ గాంధీ చేస్తున్న ఓట్ల చోరీ వ్యాఖ్యల్ని సమర్థించినట్లు అయ్యింది.

**ఎందుకిలా...**

రాహుల్ వ్యాఖ్యల్ని సమర్థిస్తే.. అది పార్టీ లైన్‌కి వ్యతిరేకం అని కిషన్ రెడ్డికి తెలుసు. కానీ ఆయన ఈ వ్యాఖ్యలు చెయ్యడం వెనక మరో వ్యూహం ఉంది. తెలంగాణలో బీజేపీ మిగతా ప్రాంతాల్లో తన ప్రభావం చూపగలుగుతోంది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణలో బాగా విస్తరిస్తోంది. కానీ.. హైదరాబాద్ విషయానికి వచ్చేసరికి.. మజ్లిస్ పార్టీ ప్రభావం చూపుతోంది. రాజధాని ఆ పార్టీ అడ్డాలా మారింది. అసదుద్దీన్ సోదరులు.. ఎంఐఎం పార్టీ నేతలూ.. భాగ్యనగరాన్ని తమ వశం చేసుకున్నారు. ఈ కంచుకోటను బద్దలు కొట్టాలని బీజేపీ చాలా కాలంగా ప్రయత్నిస్తోంది.



కానీ సాధ్య పడట్లేదు. రాజా సింగ్ లాంటి వారి ద్వారా.. మత పరంగా ఓట్లను రాబట్టేందుకు ప్రయ ఓత్నించినా, అదీ పూర్తి ఫలితం ఇవ్వలేదు. అందుకే.. కిషన్ రెడ్డి.. హైదరాబాద్‌లో నకిలీ ఓట్లు ఉన్నాయి అంటున్నారు. తద్వారా.. ఎంఐఎం.. నకిలీ ఓట్ల ద్వారానే గెలుస్తోంది అని అంటున్నట్లు అవుతోంది.

కిషన్ రెడ్డి వ్యాఖ్యలు సరైనవే అని మనం భావిస్తే.. దేశవ్యాప్తంగా బీజేపీ కూడా నకిలీ ఓట్లతోనే గెలిచింది అనే వ్యాఖ్యల్ని సమర్థించినట్లు అవుతుంది. ఎందుకంటే.. నకిలీ ఓట్ల సమస్య దేశమంతా ఉంది అని కిషన్ రెడ్డే అన్నారు. మరి వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ.. ఎందుకు ఈ ఓటర్ల ప్రక్రియను ప్రక్షాళన చెయ్యలేకపోతోంది అనేది ప్రశ్న. ఆధార్, రేషన్, పాన్ ఇలా ఎన్నో గుర్తింపులు సక్రమంగా జరుగుతున్నప్పుడు.. ఓటర్ కార్డుల విషయంలో మాత్రం అక్రమాలు ఎందుకు అనే ప్రశ్న ఉదయిస్తోంది. రాహుల్ వ్యాఖ్యల్ని సీరియస్‌గా తీసుకున్నా, తీసుకోకపోయినా, కేంద్రం.. ఓటర్ల జాబితాను సరిచేయాల్సిన బాధ్యత కలిగి ఉంటుంది. ఈ దిశగా ఈసీతో సంప్ర ఓదింపులు జరిపితే అందరికీ మంచిదే. తద్వారా ఎన్నికల్లో అక్రమాలు జరగట్లేదు అనే కాన్ఫిడెన్స్ ప్రజల్లో కలుగుతుంది. అలా చెయ్యకుండా.. తిరిగి రాహుల్‌ని టార్గెట్ చెయ్యడం వల్ల ప్రయోజనం ఉండదు. వాటిలో సద్విమర్శల్ని లెక్కలో కి తీసుకోవడం తప్పేమీ కాదు అని రాజకీయ విశ్లేషకులు సూచిస్తున్నారు.

# మనిషి కంటే ఎత్తైన వంకాయ చెట్టు



**జనగామ, విశాలభారతి:**

జనగాం కేంద్రం వీవర్స్ కాలనీలో ఉన్న ఉజ్వలనేచర్ క్యూర్ హాస్పిటల్ , ఆవరణంలో ఒక వంకాయ మొక్క దాదాపు మనిషి కంటే ఎత్తుగా సుమారు తొమ్మిది అడుగుల ఏపుగా పెరిగినది. బఠాణీ గింజ పరిమాణం లో ఉన్న ఈ కాయలను పలుమార్లు వంకాయ మాదిరిగానే కూరవండుకొని తింటున్నామని హాస్పిటల్ ప్రకృతి వైద్యుడు అంజయ్య బాస్కుల, తెలియజేశారు. ఈ మొక్క ను స్థానిక ప్రజలు చూసి ఆశ్చర్యపడుతున్నారు.

వీటిని టర్కీ బెర్రీస్ అంటారనీ ఇది ఒక అడవి జాతికి చెందిన బఠానీ వంకాయ దీని శాస్త్రీయ నామం సోలనమ్ టోర్వమ్ అని , ఇందులో బహుళ ఔషధ గుణాలున్నాయనీ వీటిని సాధారణంగా ఆయుర్వేద వైద్యంలో వినియోగిస్తారన్నారు, ఈ గింజలు పక్షుల ద్వారా వ్యాప్తి చెంది ఉండవచ్చని తెలిపారు.

# కాంగ్రెస్‌ని మడత పెట్టి కొడతారు

(మొదటి పేజీ తరువాయి)

అంతకు మించి చేసిందేమి లేదని వ్యంగ్యంగా అన్నారు. సొంత ఆస్తులు, భూములు పెంచుకోవటానికే శేరిలింగంపల్లి ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లారని ఆరోపించారు.

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మడత పెట్టి కొట్టే రోజులు త్వరలోనే వస్తాయని ఆయన జోస్యం చెప్పారు. కారు గుర్తుపై గెలిచిన ఎమ్మెల్యే పార్టీని వీడినా.. శేరిలింగంపల్లిలోని కార్యకర్తలు మాత్రం బీఆర్ఎస్ వైపే నిలబడ్డారని హర్షం వ్యక్తం చేశారు. హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం హైదరాబాద్‌లో అరాచకం చేస్తుందని మండిపడ్డారు. దుర్గం చెరువులోని సీఎం రేవంత్ సోదరుడి ఇల్లు కూల్చే దమ్ము ఉందా? అంటూ హైడ్రాకు కేటీఆర్ సవాల్ విసిరారు.

గ్రేటర్ హైదరాబాద్ నగరం బీఆర్ఎస్ పార్టీకి కంచుకోట అని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ విషయం అనేక ఎన్నికల్లో రుజువైందని పేర్కొన్నారు. కేసీఆర్ నాయకత్వంలో హైదరాబాద్‌ను అద్భుతంగా అభివృద్ధి చేశామన్నారు. హైదరాబాద్ నగరాన్ని తెలంగాణకు గుండెకాయగా కేసీఆర్ చేశారని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ సన్నాసి పనుల వలన హైదరాబాద్ రియల్ ఎస్టేట్ పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. హైడ్రా..

- బీఆర్ఎస్ ముఖ్య నేతలతో కేటీఆర్ సమావేశం
- మియాపూర్‌లోని ఒక ఫంక్షన్ హాల్ వేదికగా ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు
- 20 నెలల్లో రేవంత్ రెడ్డి చేసింది శూన్యం
- కేసీఆర్‌పై తప్పుడు కేసులు నమోదు
- హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకం



కాంగ్రెస్ నాయకుల దందాలకే పని కొస్తుందని విమర్శించారు. బిల్డర్లు, కాంట్రాక్టర్ల వద్ద ఆర్ ఆర్ టాక్స్ వసూలు చేస్తున్నారంటూ స్వయంగా ప్రధాని మోదీ ఆరోపించిన విషయాన్ని ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్ గుర్తు చేశారు. రైతు బంధు, ఆసరా పెన్షన్లు సమర్థవంతంగా అమలు చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతోందని కేటీఆర్ స్పష్టం చేశారు.

# కంటెంట్ సృష్టించగలిగే వారే యోధులు

**మల్కాజిగిరి, విశాలభారతి:**

స్థానిక సంస్థల ఎన్నికల బిజెపి సోషల్ మీడియా, ఐటీ, సోషల్ మీడడియా వర్క్ షాప్ లో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ నిర్వహించారు. సోషల్ మీడియా, ఐటీ, మీడియా పాత్ర చాలా ముఖ్యమైనదని అన్నారు. అబద్ధాలు, మోసాల మీద బతికే వారిని బట్టబయలు చేసేది సోషల్ మీడియానే. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండటానికి సమాచారం తెలిసి ఉండాలి, వెంటనే స్పందించే నైపుణ్యం, క్రియేటివిటీ ఉండాలి. తక్కువ సమయంలో, తక్కువ లైన్లలో ఎక్కువ కంటెంట్ సృష్టించగలిగే వారే సమర్థవంతమైన యోధులు. సోషల్ మీడియా డబుల్ ఎడ్జ్ స్వోర్డ్ లాంటిది. అది శత్రువుపై ప్రయోగించాలి తప్ప, మనలో మనమే విభజన చేసుకోవడానికి వాడకూడదు. సోషల్ మీడియా వారియర్ల చేతిలోని మొబైల్ ఫోన్, వారి మెదడు ఎఫెక్టివ్‌గా పనిచేస్తేనే ఫలితం వస్తుంది. అసెంబ్లీ, జిల్లా పరిషత్, మండల పరిషత్, గ్రామపంచాయతీలు, ఇవన్నీ సమగ్రంగా పనిచేస్తేనే నిజమైన గ్రామ స్వరాజ్యం సిద్ధిస్తుంది. రానున్న ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేయాలనీ మీరందరూ గ్రామ గ్రామాన ప్రజలను చైతన్యవంతం చేయాలని కోరారు.

# దేవుడు గొప్ప డిజైనర్: సీఎం రేవంత్ రెడ్డి

- ఏఐజీ హాస్పిటల్‌లో బయోడిజైన్ ఇన్నోవేషన్ సమ్మిట్
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి
- దేవుడు గొప్ప డిజైనర్.. ప్రకృతి ఉత్తమ గురువు
- లైఫ్ సైన్సెస్, వైద్యంలో తప్పులు చేయకండి
- కృత్రిమ మేధస్సు బయోడిజైన్‌కు ఉదాహరణ
- మానవుల మెదడు ఆధారంగా కృత్రిమ మేధస్సు
- తెలంగాణ అభివృద్ధి దిశగా పనిచేస్తున్నాం
- 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ఏ ఆవిష్కరణ అయినా దాని ప్రయోజనం, పనితీరు, రూపం అనే మూడు అంశాలపై ఆధారపడుతుందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. "దేవుడు గొప్ప డిజైనర్, ప్రకృతి ఉత్తమ గురువు. మనం మంచి విద్యార్థులమా కాదా అన్నదే అసలు ప్రశ్న" అని సీఎం అన్నారు. హైదరాబాద్‌లోని ఏఐజీ హాస్పిటల్స్ వేదికగా జరిగిన బయోడిజైన్ ఇన్నోవేషన్ సమ్మిట్ 2025 సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. వైద్య ఉత్పత్తుల ఆవిష్కరణలపై జరుగుతున్న ఈ సదస్సులో మాట్లాడుతూ బయోడిజైన్ ప్రాధాన్యతను వివరించారు. లైఫ్ సైన్సెస్‌లోనూ, వైద్యంలోనూ ప్రకృతి నుంచి నేర్చుకోవడం వల్ల తప్పులు చేయకుండా ముందుకు సాగవచ్చని సూచించారు.

**లైఫ్ సైన్సెస్‌కు కేంద్రంగా తెలంగాణ**

కృత్రిమ మేధస్సు బయోడిజైన్‌కు మంచి ఉదాహరణ అని, మానవుల మెదడును ఆధారంగా చేసుకొని కృత్రిమ మేధస్సును సృష్టించారని రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ అభివృద్ధి దిశగా ప్రభుత్వం చేపడుతున్న "తెలంగాణ రైజింగ్ 2047" ప్రస్థానాన్ని ఆయన ప్రస్తావించారు. 2034 నాటికి తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ లైఫ్ సైన్సెస్‌కు కేంద్రంగా నిలుస్తుందని, ఈ ప్రయాణంలో మెడ్‌టెక్, వైద్య పరికరాలు కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. హైదరాబాద్‌లో ఫార్మా, బయోటెక్, లైఫ్ సైన్సెస్, మెడ్‌టెక్ రంగాలు అత్యంత ప్రాధాన్యం కలవని సీఎం గుర్తు చేశారు. తయారీ రంగం నుంచి ఆవిష్కరణల కేంద్రంగా తెలంగాణను తీర్చిదిద్దుతున్నామని అన్నారు.

సుల్తాన్‌పూర్‌లో 302 ఎకరాల్లో దేశంలోనే అతిపెద్ద మెడికల్ డివైసెస్ పార్క్‌ను ఏర్పాటు చేశామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. పరిశోధన, పరీక్షలు, తయారీకి అవసరమైన అత్యాధునిక మౌలిక సదుపాయాలు అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే 60కి పైగా దేశీయ, అంతర్జాతీయ కంపెనీలు ఇక్కడ కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయని చెప్పారు. డయాగ్నస్టిక్ పరికరాలు, ఇమేజింగ్ టెక్నాలజీలు, ఇంప్లాంట్లు, శస్త్రచికిత్స పరికరాలు, డిజిటల్ హెల్త్ సొల్యూషన్స్‌లో పెట్టుబడులు వస్తున్నాయని పేర్కొన్నారు.

**మన దేశం కోసం మన మేధస్సు ఉపయోగించాలి**

స్థానిక స్టార్టప్‌లు, MSMEలు గ్లోబల్ కంపెనీలతో కలిసి పనిచేస్తున్నాయని తెలంగాణ సీఎం వెల్లడించారు. ప్రజల ఆరోగ్య సమస్యల పరిష్కారం కోసం పరిశోధనలు చేస్తున్న డాక్టర్ నాగేశ్వర రెడ్డి, AIG హాస్పిటల్‌ను రేవంత్ రెడ్డి అభినందించారు. ఇంతకాలం మన మేధస్సు ఇతర దేశాల ప్రజల కోసం ఉపయోగించాం. ఇకపై మన ప్రజల మేలు కోసం ఉపయోగించాల్సిన సమయం వచ్చింది. ప్రభుత్వం నుంచి పూర్తి మద్దతు ఉంటుందని సీఎం హామీ ఇచ్చారు.

డేటా గోప్యతను కాపాడుతూ, ప్రజల వైద్య సహాయం కోసం అవసరమైన డేటాను అందజేస్తామని తెలిపారు. స్కిల్ యూనివర్సిటీ, కార్పొరేషన్లు, విద్యాసంస్థలు, రీసెర్చ్ సెంటర్లతో అనుసంధానం చేస్తామన్నారు. ప్రపంచవ్యాప్తంగా పన్నులు, యుద్ధాలు, వాణిజ్య అడ్డంకులు వంటి అనిశ్చిత పరిస్థితులు కనిపిస్తున్నాయని, ఈ సమయంలో ఆవిష్కరణలకు తెలంగాణే సరైన వేదిక అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మానవాళిని మరింత ఆరోగ్యంగా మార్చడానికి మనమందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# గర్భిణీని ముక్కలుగా నరికిన భర్త..

- మేడ్చల్ జిల్లాలో అమానుష ఘటన
- గర్భవతిగా ఉన్న భార్యను హత్య
- మృతదేహాన్ని ముక్కలుగా చేసిన దారుణం
- పోలీసులకు నిందితుడ్ని అరెస్ట్ చేశారు
- స్వాతి, మహేందర్‌ని ప్రేమ పెళ్లి చేసుకుంది
- బోడుప్పల్‌లో నివాసం ఉంటున్నారు
- దంపతుల మధ్య తరచూ గొడవలు
- మహేందర్ తన భార్య స్వాతిని హత్య చేశాడు

(మొదటి పేజీ తరువాయి)

భర్త. పొరుగింటి వారు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో నిందితుడ్ని అరెస్ట్ చేసి విచారణ చేపట్టారు.

**ప్రేమ వివాహం చేసుకున్న జంట...**

వికారాబాద్ జిల్లా కామారెడ్డిగూడకు చెందిన స్వాతి (25), మహేందర్ అనే వ్యక్తిని ప్రేమించి పెళ్లి చేసుకుంది. ఈ దంపతులు నగరంలోని బోడుప్పల్‌లో నివాసం ఉంటున్నారు. అయితే ఇటీవల దంపతుల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో మహేందర్ తన భార్య స్వాతిని హత్యచేశాడు. అనంతరం ఆమె మృతదేహాన్ని ముక్కలు ముక్కలుగా నరికాడు. కొన్ని శరీర భాగాలను కవర్లలో పెట్టి బయట పడేయాలని భావించాడు.

వీరి గది నుంచి పెద్దగా శబ్దాలు రావడం, ఎవరో అరిచినట్లు అనిపించడంతో పొరుగువారు వెళ్లి చూసి షాకయ్యారు. స్వాతిని హత్య చేసిన మహేందర్ అనంతరం భార్య శరీర భాగాలను కవర్లలో ప్యాక్ చేసి పడేసేందుకు సిద్ధంగా ఉన్నాడు. ఇది గుర్తించిన పొరిగింటివారు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అక్కడికి చేరుకుని నిందితుడు మహేందర్‌రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. భార్య స్వాతిని హత్య చేసినట్లు నిందితుడు మహేందర్ పోలీసుల ప్రాథమిక విచారణలో అంగీకరించాడు. స్వాతి మృతదేహాన్ని ముక్కలుగా చేసి, తల, కాళ్లు, చేతులను మూసీలో పడేశానని నిందితుడు తెలిపాడు. పోలీసులు గాలింపు చర్యలు చేపట్టగా, ఛాతీ భాగం మాత్రమే లభ్యమైనట్లు సమాచారం. హత్య చేయడానికి గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. కట్నం సంబంధించి వేధిస్తున్నాడా.. లేక మరో విషయంలో గొడవలు జరుగుతున్నాయా అని విచారణ చేపట్టారు.

# స్టూడెంట్‌ల కళ్లలో కారం చల్లిన ఉపాధ్యాయుడు సస్పెండ్

**ఆర్మూర్, విశాలభారతి:**

నందిపేట్ మండలంలోని ఖుదాన్పూర్ ప్రభుత్వ పాఠశాలలో రెండు, మూడో తరగతి చదువుతున్న స్టూడెంట్ ల కళ్లలో కారం చల్లిన ఉపాధ్యాయుడు శంకర్ పై జిల్లా కలెక్టర్ ఆదివారం చర్యలు తీసుకున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలలో శనివారం ఆందోళన చేయడంతో కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి స్పందించి ఉపాధ్యాయుడిపై సస్పెన్షన్ వేటు వేసినట్లు ఉత్తర్వులు జారీ చేశారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
vishalabharathi Telugu Daily
సోమవారం
25.08.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com




## చెంగిచెర్ల గాంధీనగర్ నూతన అధ్యక్షుడిగా సతేల్లి శంకర్

**మేడిపల్లి, విశాలభారతి:**
బోడుప్పల్.. చెంగిచెర్ల గాంధీనగర్ నూతన అధ్యక్షుడిగా సతేల్లి శంకర్ ఎన్నికయ్యారు. బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ రెండవ డివిజన్ పరిధిలోని చెంగిచెర్ల గాంధీనగర్ కాలనీ అసోసియేషన్ కార్యాలయంలో నేడు అధ్యక్షు,ప్రధాన కార్యదర్శి, కోశాధికారి లకు ఎన్నికలు నిర్వహించగా అధ్యక్షునిగా సతేల్లి శంకర్, ప్రధాన కార్యదర్శిగా ఇ. లింగయ్య, కోశాధికారిగా జె. ప్రసాద్ రెడ్డి లు ఎన్నికల్లో గెలుపొందడం జరిగింది. ఈ సందర్భంగా నూతనగా ఎన్నికైనా అధ్యక్షులు సతేల్లి శంకర్, ప్రధాన కార్యదర్శి ఇ. లింగయ్య, కోశాధికారి జె. ప్రసాద్ రెడ్డి లను రెండవ డివిజన్ ఇంచార్జి బోడుప్పల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్,చెంగిచెర్ల గ్రామ పంచాయతీ మాజీ ఉపసర్పంచ్, సీనియర్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు కొత్త రవి గౌడ్ శాల్వాతో ఘనంగా సన్మానించడం జరిగింది.



## స్థానిక సమస్యలపై బీజేపీ పోరుబాట

**తొర్రూర్, విశాలభారతి:**
స్థానిక సమస్యలను లేవనెత్తుతూ బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఈనెల 25,26తేదీల్లో పాలకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా పోరుబాట కు శ్రీకారం చుట్టిన నేపథ్యంలో ఈ ఆందోళన - నిరసన కార్యక్రమాలు విజయవంతం చేయడం కోసం ఈరోజు తొర్రూరు పట్టణంలో స్థానిక పార్టీ కార్యాలయంలో సన్నాహక సమావేశం అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్ సభాధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ ముఖ్య అతిథిగా హాజరై దిశా నిర్దేశం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో గ్రామాల్లో,పట్టణాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ప్రభుత్వానికి ఏకరువు పెడుతూ వివిధ రూపాల్లో నిరసన కార్యక్రమాలు చేపడుతూ ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలు పరిష్కారం కోసం బీజేపీ పోరాటం చేస్తున్నదని,దీనిలో భాగంగా ఈనెల 25 న నియోజకవర్గంలోని కొడకండ్ల , దేవరుప్పుల మండలాల్లో, ఈనెల 26న తొర్రూరు, పాలకుర్తి,పెదవంగర,రాయపర్తి మండలాల్లో నిరసన ప్రదర్శనలు చేసి సమస్యలు తహశీల్దార్ లకు వినతిపత్రం అందజేసి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళడం జరుగుతుంది అని,ఆయా మండలాల్లో ఈనెల కార్యక్రమాలకు మండలాల వారిగా, తొర్రూరు :లేగా రాం మోహన్ రెడ్డి,కొడకండ్ల :రంగు రాములు,రాయపర్తి : పల్లె కుమార్, పాలకుర్తి :భాగాల నవీన్ రెడ్డి, దేవరుప్పుల :దొంగరి మహేంధర్,పెదవంగర :చింతా స్రృజన్ లను ఇంచార్జీ లు గా పాల్గొంటారని తెలిపారు. బీజేపి శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్,మండల పదాదికారులు నడిగడ్డ సందీప్,పప్పుశెట్టి సంతోష్,గట్ల భరత్,నూకల నవీన్,గంధం రాజు,నర్కుటి ఛలపతి రాజ్,సిహెచ్. విజయ్ కుమార్, శీలం శ్రీనాథ్,తాటి జగదీష్,కుమ్మరికుంట్ల శ్రీకాంత్, శివ గణేష్, తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ నిమర్జనం సమయంలో డీజే సిస్టమ్స్ నిషేధం

**కీసర, విశాలభారతి:**
రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఆదేశాల మేరకు కీసర సి ఐ ఆంజనేయులు ఆదివారం కీసర పోలీస్ స్టేషన్లో డీజే అపరేటర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా సిఐ ఆంజనేయులు మాట్లాడుతూ మండలంలో మొత్తం ముప్పై మంది డీజే సిస్టమ్ ఆపరేటర్లు ఉన్నారు కావున వచ్చేది గణేష్ పండుగ నేపథ్యంలో గణేష్ మండపాల్లో అలాగే గణేష్ నిమర్జనం సమయంలో ఎక్కడ కూడా డీజే సిస్టమ్ ఏర్పాటు చేయకూడదు అని తెలిపారు. సుప్రీం కోర్టు ఆదేశాలను కచ్చితంగా మనందరమూ తప్పకుండా ఫాలో అవ్వాలి అని సూచించారు. ఒక్క వేళ ఏమవుతుందిలే అని డీజే సిస్టమ్ ఏర్పాటు చేస్తే చట్ట పరమైన చర్యలు తప్పవు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ లు శ్రీనివాస్ రెడ్డి,వెంకటేష్,హరి ప్రసాద్,డీజే సిస్టమ్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



## యోగాసన్ స్పోర్ట్స్ చాంపియన్షిప్‌లో సౌమ్య విద్యామందిర్ విద్యార్థులు ప్రతిభ

**చిట్యాల, విశాలభారతి:**
నల్లగొండ జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నల్గొండ పట్టణ కేంద్రంలో నిర్వహించిన నల్గొండ జిల్లా యోగాసన్ స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్-2025కు చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యామందిర్ పాఠశాలకు చెందిన ఇరువురు విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల డైరెక్టర్ బొడిగె రవీందర్,ప్రిన్సిపల్ బొడిగె విజయ్ కుమార్,వ్యాయామ ఉపాధ్యాయులు రుద్రారపు మల్లేష్ తెలిపారు. అండర్ 8-10 బాలుర విభాగంలో జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రతిభను కనబర్చిన విద్యార్థులు పొలిమేర అజయ్ కుమార్,రొండి సాయిజశ్వంత్ లకు జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్షుడు కుంభం నర్సిరెడ్డి,ప్రధానకార్యదర్శి నంద్యాల రాజశేఖర్ రెడ్డి,సహాయకార్యదర్శి నిరసనమెట్ల నాగార్జున చేతులమీదుగా మెరిట్ ప్రశంసా పత్రాలను అందజేశారు. వీరు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం,ఉపాధ్యాయులు పలువురు గ్రామస్తులు అభినందించారు.

## బోడుప్పల్ లో ద ఫామ్ లీఫ్ రెస్టారెంట్ ప్రారంభం

**బోడుప్పల్, విశాలభారతి:**
బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో " స్వాగత్ బార్ ఎదురుగా పామ్ లీఫ్ " హోటల్ ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రారంభించిన మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్. రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, ఈ కార్యక్రమంలో,మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు



# అంబరాన్నంటిన తీజ్ సంబరాలు



- బంజారాల సంప్రదాయానికి ప్రత్యేక తీజ్
- గంగమ్మ ఒడిలో చేరుకున్న తీజ్
- బానోత్ దేవేందర్ నాయక్

**కురవి, విశాలభారతి:**
బంజారాల సంప్రదాయక ప్రతికైనా తీజ్ పండుగను బంచరాయితండాలో ఆదివారం తండా వాసుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కురవి మండల కేంద్రంలోని బంచరాయితండ లో తీజ్ ను గంగమ్మ ఒడిలోకి నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించినట్లు బానోత్ దేవేందర్ నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బానోత్ దేవేందర్ నాయక్ మాట్లాడుతూ... పండుగ తొమ్మిది రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలు ఉంటాయి. తొమ్మిదో రోజు నిమజ్జనం చేస్తారని తెలిపారు. ఈ తీజ్ పండుగను పెళ్లి కానీ గిరిజన యువతులు ఘనంగా నిర్వహిస్తారని బంజారాల సంస్కృతి సంప్రదాయాల ఒకు ప్రత్యేక పండుగ తీజ్ అని అన్నారు. తీజ్ పండుగ లోనే బోరడి ఝుప్కెరో కార్యక్రమం ఒక ప్రత్యేక ఘట్టం. బోరడి అంటే రేగు ముళ్లని, ఝుప్కెరో అంటే గుచ్చడం అని అర్థం బుట్టల్లో గోధుమలను చెల్లి రోజు సాయంత్రం బోరడి ఝుప్కెరో కార్యక్రమం నిర్వహిస్తారు. కార్యక్రమంలో సాదులు గ్రామ పెద్దమనుషులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లికి ఘనంగా బోనాలు



**దేవరుప్పుల, విశాలభారతి:**
మండలం సింగరాజుపల్లి గ్రామంలో పోచమ్మ బీరప్ప మారమ్మ దేవాలయాల్లో కురుమ యూత్ అధ్యక్షులు భూమండ్ల పరుశరాములు, రాగుల కృష్ణ, నోముల సతీష్ గొల్ల జటంగి బిక్షపతి, ఆధ్వర్యంలో అమ్మవారులకు బోనాలు చివరి వారం సందర్భంగా గ్రామ ప్రజలందరూ దేవత యొక్క ఆధీనంలో బోనాలు, వారి మొక్కులు, అన్ని చెల్లించి దీవెనలు పొందారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అతి శక్తివంతమైన తల్లి పోచమ్మ అని అన్నారు. మా గ్రామంలో ప్రతి సంవత్సరం గ్రామస్తులు అంత ఐక్యతతో బోనాలను సమర్పించుకొని మొక్కుకున్న మొక్కులు అన్ని నెరవేర్చే విధంగా పోచమ్మ తల్లి దీవెనలు అందుకుంటామని, అన్నారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకుని బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఒడిబియ్యం వండి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నోముల చిన్న వీరన్న, యూత్ సభ్యులు జటంగి పెద్ద పరుశరాములు, పెద్ద వీరన్న, చిన్న పర్శరాములు, చిన్న వీరన్న, వినయ్, అర్జున్, ఆదర్శ్, శ్రీశైలం, సోమరాజు తదితరులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మార్వాడి గో బ్యాక్



**మునుగోడు, విశాలభారతి:**
రాష్ట్రంలో మార్వాడి గుజరాతిల ఆగడాలు మితిమీరి పోయి తెలంగాణ ప్రజల్ని బెదిరించి కొట్టే స్థాయిలో విర్ర వీగడాన్ని మాదిగ జేఏసీ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు మేడి చంద్ర స్వామి తీవ్రంగా తప్పు పట్టారు స్థానిక విలేకరులతో ఆదివారం ఆయన మాట్లాడుతూ మార్వాడి గుజరాత్ గో బ్యాక్ మూమెంట్ చేపట్టిన తెలంగాణ ఉద్యమ విద్యార్థి నాయకుడు ఎస్సీ కార్పొరేషన్ తొలి చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి చేపట్టిన ఉద్యమానికి మా సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు తొందర్లోనే రాష్ట్ర మూమెంట్ నాయకులను కలిసి జిల్లా మండల నియోజకవర్గస్థాయి కమిటీలను ఏర్పాటు చేసి మార్వాడి గో బ్యాక్ మూమెంట్లో క్రియ శీలక పాత్ర పోషిస్తామని తెలిపారు.

# శోభాయానంగా తీజ్ పండగ

### ఊరేగింపులో లంబాడీల ఆటపాటలు

**ఆర్మూర్, విశాలభారతి:**
డొంకేశ్వర్ మండలంలో ని దత్తాపూర్ గ్రామంలో ఆదివారం తీజ్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. భక్తిశ్రద్ధలతో శోభాయానంగా ఊరేగింపు నిర్వహించారు. ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో తీజ్ పండుగను జరుపుకుంటామని తెలిపారు. లంబాడీల సంప్రదాయం ప్రకారం ప్రత్యేక బుట్టలో గోధుమలను వేసి ప్రతిరోజు ఉదయం, సాయంత్రం నీళ్లు పోస్తారు. ఆ బుట్టలను బతుకమ్మలుగా భావించి నిత్యం ఆటపాటలతో పూజలు చేస్తారు. తొమ్మిదో రోజు మహిళలు మొలకెత్తిన ఆ బుట్టలను నెత్తిన పెట్టుకొని సాంప్రదాయ బద్ధంగా నృత్యాలు చేస్తూ ఆటపాటలతో చెరువులకు, కుంటలకు వెళ్లి బుట్టలను నిమజ్జనం చేస్తారు. తీజ్ సందర్భంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించి బంజారాలు అనంతరం అన్నదానం చేశారు.



విశాల భారతి
తెలుగు దిన పత్రిక
సోమవారం
25.08.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
4
vishalabharathi Telugu Daily
GENERAL NEWS

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌లు అందజేత



**ఆర్మూర్, విశాలభారతి:**
ఆర్మూర్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో పోయినటువంటి మొబైల్ ఫోన్ లను సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా సేకరించి బాధితులు మంజునాథ, విట్టల్ మందాజీ, పోశెట్టి, రాచర్ల కృష్ణ, సాయన్న లకు ఆర్మూర్ పట్టణ సీఐ సత్యనారాయణ గౌడ్ ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు సిఐ కి కృతజ్ఞతలు తెలిపారు.

# మేడ్చల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం



పరమేశ్వర్ రెడ్డి పిలుపుతో ఉప్పల్ నుండి భారీగా తరలిన కాంగ్రెస్ శ్రేణులు

**ఉప్పల్, విశాలభారతి:**
మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయ ప్రారంభోత్సవం జిల్లా అధ్యక్షులు సింగి రెడ్డి హరివర్ధన్. ఆధ్వర్యం లో ఘనంగా జరిగింది. ఆదివారం జరిగిన కార్యాలయ ప్రారంభోత్సవానికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా తరలి మేడ్చల్ కు వెళ్లారు.కార్యాలయ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధులు ఏఐసిసి తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్,టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,రాష్ట్ర రవాణాశాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ,శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి మాజీ ఏమ్మెల్యే లు మలిపెద్ది సుధీర్ రెడ్డి ,కూన శ్రీశైలం గౌడ్ ,మేడ్చల్,కూకట్పల్లి,కుత్బుల్లాపూర్ ఇంచార్జ్ లు వజ్రేష్ యాదవ్ ,బండి రమేష్ ,కోలన్ హనుమంత్ రెడ్డి,టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి బూపతి రెడ్డి పాల్గొన్నారు.

## కుక్కల స్వైర విహారం



- దాడి చేసి గాయపరుస్తున్న వైనం
- రోడ్లపైకి రావాలంటే జంకుతున్న జనం

**ఆర్మూర్, విశాలభారతి:**
సామాన్య జనం రోడ్లపైకి రావాలంటే ఎక్కడ కుక్కకాట్లకు గురి అవుతాము అని భయపడుతున్నారు. నిజామాబాద్ జిల్లాలో కుక్కలు సైరా విహారం చేస్తున్నాయి. ప్రధాన కూడలిలో కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతున్నాయి. కొన్ని గ్రామాలలో యువజన సంఘాల సహకారంతో చర్యలు చేపట్టిన పూర్తిస్థాయిలో కుక్కల సంతతి తగ్గలేదు. కుక్క కాటు వలన ఆర్మూర్ నియోజకవర్గంలో మరణించిన సంఘటనలు ఉన్నాయి. శనివారం నందిపేట్ మండల కేంద్రంలో ఇంటి ముందు ఆడుకుంటున్న రెండేళ్ల చిన్నారిపై పిచ్చికుక్క దాడి చేసి గాయపరిచింది . గత సంవత్సరం నందిపేట్ మండలంలోని సెజ్ లో విధులు నిర్వహిస్తున్న యువకుడు కుక్క కాటుకు బలై మృతి చెందాడు. ఇకనైనా కుక్కల సంతతిని తగ్గించాలని ప్రజలు కోరుతున్నారు. స్కూల్ నుండి వచ్చే విద్యార్థులు, మరియు బైక్ పై వెళ్లే వారికి కూడా రాత్రి సమయంలో వెంబడిస్తున్నాయి. కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసి సంతతిని తగ్గించాలని ప్రజలు కోరుతన్నారు. సుప్రీంకోర్టు సూచనల మేరకు కుక్కలను పెంచుకునే యజమానులు బు నిబంధనలు పాటించాలని సూచించారు.

# పుస్తకాలను పంపిణీ చేసిన కిషన్ రెడ్డి



**అంబర్పేట్, విశాలభారతి:**
నియోజకవర్గం సిపిఎల్ ప్రభుత్వ పాఠశాలలో నోట్ పుస్తకాలను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ విద్య.. ఈ సమాజంలో మనకు గుర్తింపు తెస్తుంది ఒక స్థానాన్ని కల్పిస్తుంది మనం ఉన్నత స్థాయికి ఎదిగేందుకు విద్యా ఉపయోగపడుతుంది. ఎంతో కష్టపడి మీ తల్లిదండ్రులు మీ పై ఎన్నో ఆశలు పెట్టుకొని మిమ్మల్ని చదివిస్తున్నారు వారి ఆశాల్ని నిలబెట్టాలి ప్రభుత్వం స్కూల్ లో చదువుతున్నమని చిన్న చూపుగా భావించవద్దు . ప్రైవేట్ స్కూళ్ళకు దీటుగా ఈరోజు ప్రభుత్వ పాఠశాలలో విద్య కొనసాగుతుంది. ఎందుకంటే ఇక్కడ ఉన్నతమైన విద్యా వంతులు మంచి శిక్షణ పొందిన టీచర్లు ఉంటారు వారు మీకు ప్రైవేట్ పాఠశాలకు దీటుగా విద్యను బోధిస్తారు .అనేకమంది గొప్పవాళ్ళు దేశానికి సేవా చేసిన వాళ్ళు నేడు దేశానికి సేవలందిస్తున్న వాళ్ళు ఎంతో మంది శాస్త్ర వేత్తలు గొప్పగొప్ప మేధావులంతా ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారే, మహాత్మా గాంధీ అబ్దుల్ కలాం అటల్ బిహారీ వాజ్పేయి లాంటి వారు కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారే, ఈ పోటీ ప్రపంచంలో ఉన్నతంగా ఎదగాలంటే అత్యధిక మార్కులు సాధించడ అన్నిరంగాల్లో నైపుణ్యత సాధించాలి అమ్మాయిలకు అన్నిరంగాల్లో మంచి అవకాశాలు ఉన్నాయి.

# రెడ్డి సామాజిక వర్గ సంక్షేమానికి ప్రభుత్వం కృషి



తొర్రూరు లో రెడ్డిల కోసం ప్రత్యేక ఫంక్షన్ హాల్ ఏర్పాటుకు కృషి చేస్తా ➔ పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**తొర్రూరు, విశాలభారతి:**
రెడ్డి సామాజిక వర్గ సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి తెలిపారు. రెడ్డి సంక్షేమ పరివార్ సేవా సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని రెడ్డి గార్డెన్ లో సొసైటీ 13వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, ప్రముఖ వైద్యులు డాక్టర్ రాజేందర్ రెడ్డిలు హాజరయ్యారు.13 మంది వితంతువులకు కుట్టు మిషన్లు పంపిణీ చేయడంతో పాటు, 33 మంది పేదరెడ్డి విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.2 వేల చొప్పున మొత్తం రూ.66 వేలు ప్రోత్సాకంగా అందించారు. రైతులకు టార్పాలిన్లు అందజేశారు.ఆర్ ఎస్ పీ ఎస్ టీ అధ్యక్షులు ముద్దం విక్రమ్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ రెడ్డి సామాజిక వర్గం గొప్ప త్యాగ నిరతిగలదని, అనేక పోరాటాల్లో రెడ్డిలు ముందు వరసలో నిలిచి పోరాడారని గుర్తు చేశారు.వ్యవసాయ రంగం సుసంపన్నం కావడానికి రెడ్డిల శ్రమ దాగి ఉందని, సిరుల పంటలు పండిస్తున్న రెడ్డి సామాజిక వర్గ రైతుల కృషి ప్రశంసనీయమన్నారు.

ప్రజా ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తుందని, నిధుల కొరత ఉన్నప్పటికీ అధిగమిన్నా పాలనను విజయవంతంగా కొనసాగిస్తుందని గుర్తు చేశారు. సీఎం సహకారంతో పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని పేర్కొన్నారు.తొర్రూరులో రెడ్డిల కోసం ప్రత్యేక ఫంక్షన్ హాల్ నిర్మాణానికి నిధులు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. రెడ్డి సంక్షేమ పరివార్ సేవా సొసైటీ ఆధ్వర్యంలో 2012 నుంచి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిన్నా ఆదర్శంగా నిలవడం అభినందనీయమన్నారు.

టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ..రెడ్డి సంక్షేమ పరివార్ సేవా సొసైటీ ఆధ్వర్యంలో రైతులు, వితంతువులు, పేద విద్యార్థులకు చేయూతనివ్వడం ప్రశంసనీయమన్నారు. రెడ్డి సామాజిక వర్గం సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందు వరుసలో నిలవడం గర్వకారణమన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రెడ్డిలకు ప్రాధాన్యమిస్తుందని తెలిపారు.ప్రముఖ వైద్యులు డాక్టర్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ... రెడ్డి సంక్షేమ పరివార్ సేవా సొసైటీ చేస్తున్న కార్యక్రమాలకు చేయూత అందించాలని కోరారు. సామాజిక వర్గంలోని అవసరార్థులను ఆదుకోవాలని కోరారు.

**ఆర్ ఎస్ పి ఎస్ టి అధ్యక్షులు ముద్దం విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ...**

రెడ్డి సామాజిక వర్గ అభ్యున్నతికి అందరూ ఐక్యంగా కృషి చేయాలని కోరారు. రెడ్డి కులస్థుల్లోని బీద వారికి చేయూతనందించేందుకు రెడ్డి సంక్షేమ పరివార్ సేవా సొసైటీ కృషి చేస్తుందన్నారు. సొసైటీ ఉన్నతమైన భావాలను భవిష్యత్ తరాలకు అందించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రధాన కార్యదర్శి ఈదులకంటి సత్యనారాయణ రెడ్డి, కోశాధికారి వెన్నం రవీందర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు అనుమాండ్ల దేవేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు కొండం నరసింహ రెడ్డి, వల్లపు రెడ్డి సుధీర్ రెడ్డి, సహాయ కార్యదర్శిలు తీగల ఉపేందర్ రెడ్డి, కొత్త చంద్రశేఖర్ రెడ్డి, సహాయ కోశాధికారులు రావుల అనిల్ రెడ్డి, సొంటి రెడ్డి భాస్కర్ రెడ్డి, డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి, సూరం ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతినే పూజించాలి



**మణుగూరు, విశాలభారతి:**
మట్టి గణపతిలను పూజించాలని మణుగూరు సురక్ష బస్టాండ్ ఆవరణలో ఆదివారం మొల్ల స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కరపత్రాలను విడుదల చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీరం సుధాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి విచ్చేసి కరపత్రాన్ని విడుదల చేసారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ భావితరాల సంరక్షణ అనే నినాదంతో మట్టి గణపతులను పూజించాలి, ప్రకృతిని కాపాడాలని మట్టి గణపతులు ప్రకృతిలో తొందరగా కలుస్తాయని అన్నారు. ప్యాస్త ప్యారిస్ విగ్రహాలను మట్టిలో తొందరగా కలవవు నీళ్లలో వేసినప్పుడు నీరు కలుషితం అవుతుంది అలాగే నీరు ఆవిరి అయినప్పుడు గాలి కలుషితం అవుతుంది అని తెలిపారు. ఈ విధంగా పంచభూతాలు కలుషితానికి ప్యాస్తా ప్యారిస్ ఒక కారణం అవుతుంది కాబట్టి ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో మట్టి గణపతులను పూజించాలని మొల్ల స్వచ్ఛంద సేవా సంస్థ వారు చేసిన చిరు ప్రయత్నానికి వారిని ఎంతగానో అభినందిస్తున్నాము అని తెలియజేసారు.

ఈ సందర్భంగా సంస్థ స్థాపకులు చెరుకుపల్లి ఉపేందర్ రావు ఆర్టీసీ కండక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా మా సంస్థ ద్వారా ప్రకృతిని కాపాడుకోవాలని నినాదంతో మేము చేస్తున్న ఈ ప్రయత్నానికి ప్రజలు మాకు ఎంతగానో సహకరిస్తున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో మొల్ల స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు బస్టాండ్ కంట్రోలర్ రమణ, నాగమణి, అమీనా, నాగార్జున, ఆర్టీసీ కార్మికులు, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మల్లన్న స్వామి బోనాల జాతర



**రాజేంద్రనగర్, విశాలభారతి:**
గండిపేట్ మండలం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్పూర్ గ్రామంలో మల్లన్న స్వామి బోనాల జాతర కన్నుల పండువగా జరిగింది. శివసత్తుల పూనకాలు డప్పు దరువుల మధ్య మల్లన్న స్వామికి బోనాలు సమర్పించి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, జాగీర్ మాజీ మేయర్ మహేందర్ గౌడ్, పలు రాజకీయ పార్టీల నేతలు హాజరయ్యారు. గ్రామస్తులు, యాదవ సంఘం సభ్యులు భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.



# బాడీబిల్డింగ్ లో భారత్ నుంచి ప్రపంచ ఛాంపియన్లు రావాలి

- సినీ నటుడు అల్లు శిరీష్
- డెక్కన్ అప్రైజింగ్ 2025' కు అపూర్వ స్పందన

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
భారత్ నుంచి క్రికెట్లో ప్రపంచ చాంపియన్లు వచ్చినట్టే, బాడీబిల్డింగ్లో కూడా ప్రపంచ ఛాంపియన్లు రావాలని సినీ నటుడు అల్లు శిరీష్ కోరారు. శంషాబాద్ లోని ఎస్ఆర్ క్లాసిక్ కన్వెన్షన్ సెంటర్ వేదికగా జరిగిన అతిపెద్ద సహజ శరీర దారుఢ్య పోటీలు 'డెక్కన్ అప్రైజింగ్ 2025' కు అపూర్వ స్పందన లభించింది. రెండు రోజుల పాటు జరిగిన ఈ పోటీలు ఆదివారం ముగిశాయి. ముఖ్య అతిథిగా విచ్చేసిన అల్లు శిరీష్ మాట్లాడుతూ నా సోషల్ మీడియా పోస్టుల ద్వారా ఫిట్నెస్ అభిమానిగా చాలామందికి తెలుసన్నారు. అన్ని ఫిట్నెస్ వేదికలలో ఎంతో ఇష్టమైనది ఈ ఐసీఎన్ అన్నారు. భారత్ లో బాడీ బిల్డింగ్ అనగానే స్టెరాయిడ్ తో బాడీ బిల్డ్ చేస్తారన్న అపోహ ఉందన్నారు. కానీ ఐసీఎన్ మాత్రం దీనికి విరుద్ధంగా నిలుస్తుందన్నారు. ఇది ప్రపంచవ్యాప్త సహజ బాడీబిల్డింగ్ పోటీ అని ఒలింపిక్ క్రీడాకారులను పరీక్షించే వరల్డ్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ ద్వారానే క్రీడాకారులను పరీక్షించనున్నారని తెలిపారు. తద్వారా విజయం ఏళ్ల తరబడి కృషి, క్రమశిక్షణ, అంకితభావానికి ఫలితంగా వస్తుందన్నారు.



# ముత్యాలమ్మ ఒడి బియ్యం అన్నప్రసాద వితరణ

**చౌటుప్పల్, విశాలభారతి:**
పట్టణ కేంద్రంలోని14 వార్డులో గల శ్రీ ఊర ముత్యాలమ్మ దేవస్థానంలో ఆదివారం అమ్మవారి ఒడిబియ్యం వండి భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ అన్నదాన కార్యక్రమాన్ని చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ చేతుల మీదగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వారం అమ్మవారి బోనాలు దేవస్థాన అధ్యక్షులు సందగళ్ళ సతీష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి తొర్పునూరు రవి గౌడ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకుని బోనాలు సమర్పించారు.ఈ సందర్భంగా అమ్మవారి ఒడిబియ్యం వండి భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించినందుకు దేవస్థాన కమిటీని ఈ సందర్భంగా అభినందించారు.అమ్మవారి ఆశీర్వాదంతో చౌటుప్పల్ మున్సిపాలిటీ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించానని తెలిపారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ పట్టణ పుర ప్రముఖులు చింతల తిరుమలరెడ్డి,బత్తుల శ్రీశైలం గౌడ్,తోర్పునూరి మల్లేష్ గౌడ్, అన్నమోని గోవిందరాజు,ఉష్కాగుల శ్రీనివాస్,సుర్వి నర్సింహ గౌడ్,చింతకింది అంజయ్య గౌడ్,బొంగు జంగయ్య గౌడ్,గుజ్జుల సురేందర్ రెడ్డి,తాడూరి పరమేష్, తోర్పునూరి సాయిలు,జక్కర్తి శేఖర్, ఉష్కాగుల నాగరాజు, ఊడుగు రమేష్ గౌడ్,పబ్బు శ్రీకాంత్,సంద గళ్ళ నాగరాజుగౌడ్,బొంగు శ్రీనివాస్,రాజపేట అశోక్,తోర్పునూరి యాదయ్య,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# ప్లయ్ వుడ్ గోడౌన్‌లో భారీ అగ్నిప్రమాదం

**రాజేంద్రనగర్, విశాలభారతి :**
మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కాటేదాన్ భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ప్లయ్ వుడ్ గోడౌన్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ప్రమాదం జరిగింది. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఈ ప్రమాదంలో భారీగా ఆస్తి నష్టం జరిగింది. షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ఘటన జరిగి ఉంటుందని ప్రాథమికంగా భావిస్తున్నారు. అగ్నిప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని, అయితే గోడౌన్‌లో ఉన్న లక్షల విలువైన సామాగ్రి కాలి బూడిదైనట్లు తెలుస్తోంది. పోలీసులు, అగ్నిమాపక శాఖ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# చరిత్ర సురవరం పేరు మరువదు

**చౌటుప్పల్, విశాలభారతి:**
చరిత్ర ఉన్నంత కాలం సురవరం సుధాకర్ రెడ్డి సేవలను పేద ప్రజలు మరువరని భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాదులోని సిపిఐ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి భౌతికకాయంపై పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా భువనగిరి జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి విప్లవ జోహార్లు తెలిపి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఉడత రామలింగం,కొండూరు వెంకటేష్,బద్దుల సుధాకర్, టంగుటూరి రాములు,రండి నరసింహ,తదితరులు ఉన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.